# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 210 | మంగళవారం 6 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## పార్లమెంట్ సీట్లపై
# సీనియర్లు గురి

- బీజేపీలో ఎంపీ టిక్కెట్ల కోసం తీవ్ర పోటీ
- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిశానిర్దేశం
- మెదక్ నుంచి పోటీకి తాను సిద్ధమైనట్టు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే ఎం. రఘునందన్‌రావు ఇప్పటికే ప్రకటన
- చేవెళ్ల నుంచి పోటీకి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సై అంటున్నారు.
- పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేరు కూడా పరిశీలనలో ఉంది



*తెలంగాణ బీజేపీలో ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా అభ్యర్థుల ఖరారులో జాప్యం జరగకుండా చూస్తామన్నారు కానీ ఇంత వరకూ అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించలేకపోయారు. దీనికి కారణం పోటీ తీవ్రంగా ఉండటమే. బీజేపీ సిట్టింగ్ ఎంపీలు స్థానాలు (సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్) మినహాయిస్తే, మల్కాజ్‌గిరితో పాటు జహీరాబాద్, మెదక్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ల కోసం నాయకులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు.*

-3లో

## అన్నా మీరు ఎప్పుడైనా
# మేడారం జాతరకు వచ్చారా?
### మంత్రులు సీతక్క, పొన్నం మధ్య ఆసక్తికర సంభాషణ



- ఉద్యమం సమయంలో వచ్చి అమ్మవార్లకు మొక్కుకున్నట్లు తెలిపిన పొన్నం
- పార్లమెంటులో విభజన బిల్లును ప్రవేశపెట్టిన రోజునే అమ్మవార్లు వనం నుంచి గద్దెల వద్దకు వచ్చారని గుర్తు చేసుకున్న పొన్నం
- మేడారంకు జాతీయ గుర్తింపు రావాలన్న సీతక్క

వాస్తవ నేస్తం, హైదరాబాద్

తెలంగాణ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మధ్య సోమవారం ఆసక్తికర సంభాషణ జరిగింది. అన్నా మీరు ఎప్పుడైనా మేడారం జాతరకు వచ్చారా? అని సీతక్క అడిగారు. ఉద్యమం సమయంలో వచ్చి అమ్మవార్లకు మొక్కుకున్నట్లు పొన్నం తెలిపారు. జాతరలో రవాణా సదుపాయాల సమీక్ష కోసం మంత్రులు ఇద్దరూ ఒకే వాహనంలో హైదరాబాద్ నుంచి మేడారం వెళుతున్న సమయంలో వారిద్దరి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా -మిగతా3లో

## ఛలో నల్గొండకు
# బీఆర్ఎస్ ప్లాన్



- కేసీఆర్ రీ ఎంట్రీకి పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు
- అనారోగ్యం కోలుకున్న తర్వాత ఎమ్మెల్యే గా ప్రమాణస్వీకారం చేశారు
- అధికారాన్ని కోల్పోయిన తర్వాత...ఆయన ఎంట్రీ అదిరిపోయే రేంజ్‌లో ఉండేలా కారు పార్టీ నేతలు ప్రణాళికలు

వాస్తవ నేస్తం, నల్గొండ

గులాబీ దళపతి కేసీఆర్ రీ ఎంట్రీకి పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. అనారోగ్యం కోలుకున్న తర్వాత ఎమ్మెల్యే గా ప్రమాణస్వీకారం చేశారు కేసీఆర్. అధికారాన్ని కోల్పోయిన తర్వాత...ఆయన ఎంట్రీ అదిరిపోయే రేంజ్‌లో ఉండేలా కారు పార్టీ నేతలు ప్రణాళికలు చేస్తున్నారు. జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ నిర్వహణ, నీటి వాటాలపై వాస్తవాలు ప్రజలకు వివరించడమే టార్గెట్‌గా బీఆర్ఎస్ బహిరంగ సభకు రెడీ అవుతోంది. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనే లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ సభ నిర్వహించనుంది. కేసీఆర్ పాల్గొనే సభకు...2లక్షల మంది జనాలు హాజరయ్యేలా వ్యూహాలు తయారు చేస్తోంది. ఫిబ్రవరి మూడో వారంలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండనున్నట్లు తెలుస్తోంది. నల్లగొండ జిల్లా నుంచే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ ఇష్యూ పై పోరాటానికి బీఆర్ఎస్ -మిగతా3లో



## మేలో భారత్ బలగాలు వెనక్కి

- ఏ దేశ జోక్యం అనుమతించం'
- మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జు కీలక వ్యాఖ్యలు
- తమ దేశ సార్వభౌమాధికారంలో ఏ దేశం జోక్యం చేసుకోవద్దు
- తమ దేశ అంతర్గత విషయాలకు సంబంధించి ఎటువంటి ఒప్పందాలను భారత్‌తో ఇక మీదట పునరుద్ధరించబోమని వెల్లడి

2



## నల్గొండలో నైతికంగా
## తాము 12 సీట్లు గెలిచాం

- మేం ప్రచారం చేసి ఉంటే జగదీశ్ రెడ్డి 70వేల ఓట్ల తేడాతో ఓడిపోయేవాడు
- అవసరం లేకున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిందని విమర్శ

### అధికారులు జవాబుదారీతనంతో
# పని చేయాలి



- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలి
- దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సమస్యలు, కష్టాలు తీరుతాయి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

2




## కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోంది

- మా హ్యాట్రిక్ ఖాయం : లోక్‌సభలో ప్రధాని మోదీ
- ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు కాంగ్రెస్సే కారణం
- కేవలం ఒక్కరి కోసమే ఆ పార్టీ పాకులాడుతోంది
- 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం
- సభకు సెంగోల్ తీసుకొచ్చే కొత్త సాంప్రదాయాన్ని ప్రారంభించాం
- పార్లమెంట్ ఔన్నత్యానికి సెంగోల్ జోడించాం
- పదేళ్ల విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మారలేదు

2

# మేలో భారత్ బలగాలు వెనక్కి..

భారత్–మాల్దీవుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు భారత భద్రత బలగాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జు ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా తమ దేశ సార్వభౌమాధికారంలో ఏ దేశం జోక్యం చేసుకోవద్దని భారత్‌ను దృష్టిలో పెట్టుకొని మాట్లాడటం గమనార్హం. తమ ద్వీపదేశం నుంచి భారత్‌కు చెందిన భద్రతా బలగాలు మే 10 తేదీ వరకు వెనక్కి వెళ్లడానికి ఇరు దేశాల మధ్య ఒ?ప్పందం కుదిరినట్లు పేర్కొన్నారు. మూడు బృందాలుగా ఉన్న భారత్ భద్రతా బలగాల్లో మొదటి బృందం మార్చి 10 తేదిన మాల్దీవుల నుంచి వెళ్లిపోనుందని తెలిపారు. అదేవిధంగా మిగిలిన రెండు సైనిక బృందాలు సైతం మే10లోగా పూర్తిగా మాల్దీవుల నుంచి వైదొలుగుతాయని పార్లమెంట్‌లో పేర్కొన్నారు. తమ దేశ అంతర్గత విషయాలకు సంబంధించి



ఎటువంటి ఒప్పందాలను భారత్‌తో ఇక మీదట పునరుద్దరించబోమని వెల్లడించారు. తమ దేశ సార్వభౌమాధికంలోకి ఏ ఇతర దేశం జోక్యం చేసుకోరదని.. అలా జోక్యం చేసుకోవడానికి ?ప్రయత్నిస్తే తమ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో అనుమతి ఇవ్వబోదని స్పష్టం చేశారు. భారత్‌కు చెందిన 80 మంది భద్రతా బలగాలు.. మాల్దీవుల దేశంలో మానవతా సాయం, వైద్య అత్యవసర సాయం అందించటంలో సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. ఇక.. మహ్మద్ మొయిజ్జు ప్రభుత్వంపై ఇక్కడి ప్రతిపక్ష పార్టీల్లో అసంతృప్తి కొనసాగతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంనే ప్రధాన ప్రతిపక్షాలైన ఎండీపీ, డెమోక్రాట్లు పార్లమెంట్ సమావేశాలను బాయ్‌కాట్ చేశాయి. కేవలం 24 మంది ఎంపీలు మాత్రమే పార్లమెంట్ సమావేశాలకు హాజరుకాగా.. 56 మంది గైర్హాజరు అయ్యారు. ఇటీవల పార్లమెంట్‌లో చోటుచేసుకున్న పరిణామాలతో ఓ దశలో.. చైనా అనుకూలమైన వ్యక్తిగా పేరున్న మహ్మద్ మొయిజ్జు ప్రభుత్వంపై అక్కడి ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేపెట్టడానికి కూడా సిద్ధపడ్డ విషయం తెలిసిందే.

# భారత్ ముందే కుప్పిగంతులా?

# విదేశీ గడ్డపై చైనాకు భారీ షాక్!

**చైనాకు భారీ షాక్, విదేశీ గడ్డపై భారత్ ముందు పరువు పోగొట్టుకున్న డ్రాగన్ కంట్రీ!**



భారత్–చైనా సరిహద్దుల్లో నెలకొన్న నాటి ఉద్రిక్త పరిస్థితుల నుంచి భారత్.. చైనాకు తగిన గుణపాఠం చెబుతూ వస్తోంది. ఇప్పటికే డ్రాగన్ కంట్రీ ఆర్థిక మూలాల్ని దెబ్బ కొట్టేలా యాప్స్‌పై నిషేధం, స్మార్ట్‌ఫోన్ కంపెనీలపై నిఘూతో పాటు, ఆదేశానికి తరలి వెళ్లే పెట్టుబడుల్ని తనవైపు తిప్పుకునేలా చేసుకుంది భారత్. ఈ కార్యకలాపాలన్నీ సొంతం దేశం నుంచే చేస్తోంది. తాజాగా, విదేశీ గడ్డపై భారత్ తన ప్రతిభాపాటవాలతో చైనాను మరింత ఇరుకున పెట్టేలా అసామాన్య దేశంగా ఎదుగుతూ ప్రశంసలందుకుంటుంది. తాజాగా..

ప్రతి ఏడాది జర్మనీలో ప్రపంచంలో అతి పెద్ద ఇంటర్నేషనల్ టాయ్ ఫెయిర్ జరుగుతుంది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా జర్మనీలోని నురేమ్బెర్గ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు బొమ్మల ప్రదర్శన జరిగింది. ఈ టాయ్ ఫెయిర్‌కి ప్రపంచ వ్యాప్తంగా 65 దేశాలకు చెందిన ప్రతినిధులు, ఆయా బొమ్మల తయారీ సంస్థలు పాల్గొన్నాయి. తయారు చేసిన బొమ్మల్ని ప్రదర్శనకు ఉంచాయి. ఈ బొమ్మల ప్రదర్శనకు భారత్, అమెరికా, యూరప్ దేశాలతో పాటు ప్రపంచంలోనే బొమ్మల తయారీలో అగ్రస్థానంలో ఉన్న చైనాకు చెందిన కంపెనీలు సైతం పాల్గొన్నాయి. అయితే, ఇక్కడే ప్రపంచ దేశాల ఎదుట చైనా పరువును భారత్ తీసేసింది. అన్నీ రంగాల్లో అగ్రగామిగా దూసుకెళ్తున్న భారత్ బొమ్మల తయారీ రంగంలో తమకు సాటిలేదని నిరూపించింది. ఆ బొమ్మల ప్రదర్శనలో పాల్గొన్న పదుల సంఖ్యలో దేశాలు అక్కడ ప్రదర్శనకు పెట్టే బొమ్మల్ని పరిశీలిస్తాయి. తమకు ఆ బొమ్మలు కావాలని భారీ మొత్తంలో కొనుగోలుకు పెట్టుబడులు పెడతాయి. గతంలో బొమ్మల ప్రదర్శనలో చైనా బొమ్మలకు ఓ ప్రత్యేకత. అందుకే పలు దేశాలు చైనా బొమ్మలు తమకు కావాలని, ఆ బొమ్మల్ని కొనుగోలు చేయడం, లేదంటే బొమ్మల తయారీ కంపెనీలతో భాగస్వామ్యంలో టాయ్‌లను తయారు చేసేవి. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది.

అంతర్జాతీయ టాయ్ ఫెయిర్‌లో భారతీయ సంస్థలు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాయి. దీంతో చైనాను కాదని భారత్ సంస్థలు తయారు చేసిన బొమ్మల్ని కొనుగోలు చేసేందుకు అమెరికా నుంచి యూరప్, ఆఫ్రికా వరకు అందరూ భారత్ తయారు చేసిన బొమ్ములు కావాలని భారీ మొత్తంలో ఆర్డర్లు పెట్టినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. విచిత్రంగా వాటిల్లో చైనాలో స్థానికంగా బొమ్మల్ని అమ్మే సంస్థలు సైతం ఉండడం గమనార్హం. అవి సరిపోవన్నట్లు ఆరేళ్ల క్రితం భారత్‌కు తమకు అనువైన ప్రాంతం కాదని చైనాకు వెళ్లిన కంపెనీలు తిరిగి వెనక్కి వస్తున్నాయి.

# కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోంది

**ఢిల్లీ :** లోక్‌సభ సాక్షిగా కాంగ్రెస్‌ను, రాహుల్ గాంధీని టార్గెట్ చేసి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు దేశ ప్రధాని నరేంద్ర మోదీ. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు కాంగ్రెస్సే కారణమని.. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ కేవలం ఒక్కరి కోసమే ఆ పార్టీ పాకులాడుతోందని.. పదేళ్ల కకాలంలో ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారాయన. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ.. 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం. సభకు సెంగోల్ తీసుకొచ్చే కొత్త సాంప్రదాయాన్ని ప్రారంభించాం. పార్లమెంట్ ఔన్నత్యానికి సెంగోల్ జోడించాం. విపక్షాలు కూడా చాలా కాలం అదే స్థానంలో ఉంచాలని తీర్మానించుకున్నాయి. అందుకు సభకు నా ధన్యవాదాలు. బీజేపీ పై పోటీ చేయడానికి విపక్షాలు భయపడుతున్నాయి. కొంత మంది పోటీ చేసే స్థానాలు మార్చుకుంటున్నారు. ఈసారి కొందరు రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నారు. మీ ఆలోచనా తీరును దేశం గమనిస్తోంది. విపక్షాల ఈ దుస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణం. .. పదేళ్లు విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మారలేదు. తోటి విపక్షాలను కాంగ్రెస్ ఎదగనివ్వడం లేదు. కాంగ్రెస్ నేతలు కొందరు కొత్త దుకాణాలు తెరుస్తున్నారు. కాంగ్రెస్ ఒకే ప్రొడెక్ట్ ను మాటిమాటికీ లాంచ్ చేస్తోంది. వారసత్వ రాజకీయాలతో దేశానికి చాలా నష్టం. అమిత్ షా, రాజ్ నాథ్, నేను వారసత్వ రాజకీయాలు చేయలేదు. అన్ని నిర్ణయాలు ఒకే కుటుంబం తీసుకోవడం కుటుంబ పాలన. నేతల పిల్లలు రాజకీయాల్లోకి రావడం తప్పుకాదు. కానీ వాళ్లే పార్టీని చేతుల్లోకి తీసుకోవడం మంచిది కాదు. ఎవరు ఏం అనుకున్నా హ్యాట్రిక్ విజయం మాదే

**కాంగ్రెస్ తీరు మారడం లేదు**

దేశాన్ని విభజించడమే విపక్షాల పని. ఇలా ఎంతకాలం ఇలా చేస్తారు?. ఎన్నాళ్లీ మైనారిటీ రాజకీయాలు? అంటూ అధీర్ రంజన్ చౌదరిను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రశ్నించారు. మేం అభివృద్ధి నినాదం చేస్తే.. కాంగ్రెస్ క్యాన్సిల్ నినాదం తలెత్తుంది. మేం ఎలాంటి అభివృద్ధి చేసినా క్యాన్సిల్ అంటున్నారు. ఇంకా ఎంత కాలం ఈ విద్వేషం మీ గుండెల్లో ఉంచుకుంటారు. పదేళ్లు విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మానడం లేదు. ఒక కుటుంబం కోసం పార్టీ పని చేస్తే దానిని కుటుంబ పాలనగానే మేం భావిస్తాం. కాంగ్రెస్‌ది కుటుంబ రాజకీయం. ఒకే కటుంబం చుట్టూ తిరుగుతుంది. వారసత్వ రాజకీయాలతో దేశానికి నష్టం. కుటుంబ పాలన వల్ల దేశం ఎంత నష్టపోయిందో.. కాంగ్రెస్ నాయకులు కూడా అంతే నష్టపోయారు. ఆ పార్టీలోని యువనాయకులను కూడా దెబ్బ తీస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కొత్త దుకాణాలు తెరుస్తున్నారు. చాలామంది కాంగ్రెస్‌ను వీడుతున్నా ఆ పార్టీ తీరు మారడం లేదు.




**జాలేస్తోంది.. విపక్షాలకిదే నా సలహా**

కాంగ్రెస్ వైఖరి వల్ల దేశానికి, ప్రజాస్వామ్యానికి నష్టం. ఒకే ప్రొడక్టును కాంగ్రెస్ పదే పదే రీలాంచ్ చేస్తోంది. కాంగ్రెస్ దుకాణం ఒక్క నాయకుడి కోసమే. వాళ్ల దుకాణాలు త్వరలోనే మూతపడతాయి. కాంగ్రెస్ బద్ధకాన్ని చూస్తే జాలేస్తోంది. నత్తనడకలో ఆ పార్టీలో ఎవరూ పోటీ పడలేరు. తాను విఫలమై.. మిగతా విపక్షాలు కూడా పని చేయకుండా కాంగ్రెస్ చేస్తోంది. తోటి విపక్ష పార్టీలను కూడా ఎదగనీయడం లేదు. ప్రజలు బుద్ధి చెప్పినా విపక్షాల తీరు మారడం లేదు. విపక్షాలు చాలాకాలం ప్రజల మధ్యే ఉండాలని కోరుకుంటున్నాయి. అందుకు విపక్షాలకు నా ధన్యవాదాలు. ప్రజల ఆశీర్వాదం మాకు ఉంటుంది. కూటమి(ఇండియా) కుదుపులకు లోనైంది. విపక్షాల సంకల్పానికి నేను సలహా ఇస్తున్నా. ఎన్నికలొస్తున్నాయి.. ఇప్పుడైనా కష్టపడండంటూ కాంగ్రెస్‌కు ప్రధాని మోదీ చురకలంటించారాయన. 2014 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రస్తావించారు. పదేళ్ల కిందట ప్రపంచంలోని 11వ స్థానంలో మన ఆర్థిక వ్యవస్థ ఉంది. ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. ఎవరేం అనుకున్నా మా హ్యాట్రిక్ విజయం గ్యారెంటీ. ఈ మూడో టెర్మ్‌లో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతుంది. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ.. అని ప్రధాని మోదీ ప్రసంగించారు.

**కాంగ్రెస్ దేశ ప్రజల్ని అవమానించింది..**

దేశ సామర్థ్యంమీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. ఆ పార్టీని నడిపించే కుటుంబం భారతీయుల్ని చిన్నచూపు చూసింది. నెహ్రూ, ఇందిరలు దేశ ప్రజల్ని అవమానించారు. భారతీయులు కష్టపడరని ఎర్రకోట సాక్షిగా నెహ్రూ అన్నారు. యూరప్, చైనాలతో పోలిస్తే భారతీయులు అంతకష్టపడరని నెహ్రూ అన్నారు. అమెరికా, జపాన్, చైనా పౌరులతో పోలిస్తే.. భారతీయుల నైపుణ్యం తక్కువనీ నెహ్రూ అన్నారు. అలాగే భారతీయుల్లో ఆత్మన్యూనతా భావం ఎక్కువని ఎర్ర కోట సాక్షిగా ఇందిరాగాంధీ చెప్పారు.

**కాంగ్రెస్‌కు వందేళ్లు పడుతుందేమో!**

పదేళ్లలో మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్‌కు వందేళ్లు పడుతుందేమో. నాలుగు కోట్ల మంది పేదలకు ఇళ్లు ఇచ్చాం. సానిటేషన్ కవరేజ్ వంద శాతానికి పెంచాం. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను తొలగించాం. చంద్రయాన్–3తో విజయం సాధించాం. ఒలింపిక్స్‌లో సత్తా చాటాం. అన్ని రంగాల్లో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చాం. మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చాం. బడ్జెట్‌లో రైతులకు ఎక్కువ నిధులిచ్చాం. యువతకు అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించాం. ఇదేపని కాంగ్రెస్ చేయాలంటే 70 ఏళ్లు పట్టేది. అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మించాం. భగవాన్ రాముడు తన సొంతింటికి వచ్చాడు.

**మాకు అదే ముఖ్యం**

ఖాదీని, చేనేతను కాంగ్రెస్ ప్రజలకు దూరం చేస్తే.. మేం దగ్గర చేశాం. ప్రభుత్వంలో ఓబీసీ నేతలు లేరని కాంగ్రెస్ అంటోంది. కాంగ్రెస్ ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేసింది. కర్పూరి ఠాకూర్ లాంటి వెనకబడిన వర్గాల వారికి మేం భారతరత్న ఇచ్చాం. కానీ, కర్పూరిని కాంగ్రెస్ అవమానించింది. ఆయన్ని గద్దె దించడానికి కాంగ్రెస్ యత్నించింది. మాకు ఓట్లు ముఖ్యం కాదు ప్రజల హృదయాలు ముఖ్యం.

**మళ్లీ మా సర్కారే**

వంద రోజుల్లో మరోసారి మా ప్రభుత్వం ఏర్పడబోతుంది. అబ్‌కీ బార్ మోదీకి సర్కార్. బీజేపీకి సొంతంగా 370కిపైగా సీట్లు వస్తాయి. ఎన్డీయేకు వందకు పైగా సీట్లు వస్తాయి.. మూడో టర్మ్‌లో పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకోబోతున్నాం. సంచలన నిర్ణయాలు ఉండబోతున్నాయి. మూడో టర్మ్‌లో వెయ్యేళ్ల అభివృద్ధికి సరిపడా పునాదులు వేస్తాం. దేశ ప్రజలు మా పాలనను వెయ్యేళ్లు గుర్తుంచుకుంటారు అని ప్రధాని మోదీ ప్రసంగించారు

## చండీగఢ్ మేయర్ ఎన్నికలు: సుప్రీం కోర్టు సీరియస్



**చండీగఢ్:** చండీగఢ్‌లో మేయర్ ఎన్నికల వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని బీజేపీ కౌన్సిలర్ మనోజ్ సోంకర్ చేతిలో ఓటమి పాలైన ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ ధరోర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. మేయర్ ఎన్నికలకు సంబంధించిన బాలెట్ పేపర్లు, ఒరిజినల్ రికార్డులు, వీడియో ఫుటేజీని పంజాబ్, హర్యానా కోర్టు రిజిస్ట్రార్‌కు అందజేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి బాలెట్ పేపర్లను తారుమారు చేశారని స్పష్టంగా తెలుస్తోంది? ఈ చర్యతో అతను ప్రజాస్వామ్యాన్ని హత్య చేయటానికి ప్రయత్నించారా? అని సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడానికి తాము అనుమతించమని సుప్రీంకోర్టు పేర్కొంది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో చోటుచేసుకున్న అవకతవకలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమేనని పేర్కొంది. ఇక.. ఫిబ్రవరి 7న జరగాల్సిన చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశాన్ని వాయిదా వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు తిరిగి ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది. చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ పోలింగ్‌లో మొత్తం 36 ఓట్లు ఉండగా.. బీజేపీ మేయర్ అభ్యర్థికి 16 ఓట్లు, ఆప్ అభ్యర్థికి 12 ఓట్లు వచ్చాయి. 8 మంది ఆప్–కాంగ్రెస్ సభ్యుల ఓట్లు చెల్లవని ప్రకటించారు. ఈ ఫలితాలపై ఆప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ మోసపూరితంగా ఈ ఎన్నికల్లో గెలిచిందని మండిపడింది.

## రిసార్ట్ పాలిటిక్స్.. తొలిసారి ఎక్కడ ఎప్పుడంటే..?



**న్యూఢిల్లీ:** దేశంలో పార్లమెంట్ ఎన్నికల ముందు రిసార్ట్ పాలిటిక్స్ ఊపందుకున్నాయి. జార?ండ్‌కుచెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆదివారం వరకు హైదరాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో క్యాంపు వేసిన విషయం తెలిసిందే. సోమవారం జార?ండ్ అసెంబ్లీలో జరిగిన చంపయ్ సోరెన్ బల పరీక్షలో వారు పాల్గొని సర్కారును విజయవంతంగా గట్టెక్కించారు. జార?ండ్ సంక్షోభం ఇలా తెరపడగానే బీహార్‌లో నితీశ్‌కుమార్ ఆధ్వర్యంలోని జేడీయూ,బీజేపీ సర్కారు బలనిరూపణ అంశం తెరపైకి వచ్చింది. ఈ నెల 12న జరిగే నితీశ్ సర్కారు బలపరీక్షకు ముందు పార్టీ ఎమ్మెల్యేలను ఎక్కడ లాక్కుంటారో అన్న భయంతో కాంగ్రెస్ తమ 16 మంది ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లోని ఓ రిసార్ట్‌కు తరలించింది. రిసార్ట్‌లలో క్యాంపు ఎన్ని రోజులుంటే అన్ని రోజులు ఎమ్మెల్యేలకు రాజకీయ పార్టీలు సకల లగ్జరీ సౌకర్యాలు, వసతులు కల్పిస్తాయి. అదే సమయంలో వారిపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు వారికి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తారు. దేశ్యాప్తంగా రిసార్ట్ పాలిటిక్స్ పాపులర్‌గా మారాయి. అసలు దేశంలోనే తొలిసారిగా 1982లో రిసార్ట్ పాలిటిక్స్ హర్యానాలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో జరిగిన ఎన్నికల్లో ఐఎన్ఎల్‌డీ,బీజేపీ కూటమికి 37 సీట్లు రాగా, దేశంలోనే శక్తివంతమైన పార్టీగా ఉన్న కాంగ్రెస్‌కు 36 సీట్లు వచ్చాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సిందిగా అప్పటి గవర్నర్ కాంగ్రెస్‌ను ఆహ్వానించడంతో తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఐఎన్ఎల్‌డీ హైకమాండ్ ఎమ్మెల్యేలందరినీ హిమాచల్ ప్రదేశ్‌లోని సొలాన్‌లోని ఓ రిసార్టుకు తరలించి దేశంలోనే తొలిసారిగా రిసార్టు రాజకీయాలకు నాంది పలికింది.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం..

## వారితో ప్రచారాన్ని సహించం




న్యూఢిల్లీ: దేశంలో సార్వత్రిక లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ప్రచారానికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. రాజకీయ పార్టీలు.. చిన్న పల్లలను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించరాదని ఆదేశించింది. పార్టీ అభ్యర్థికి సంబంధించిన పోస్టర్లు అంటించటం, కరపత్రాలు పంచటం, ఎన్నికల ర్యాలీల్లో చిన్న పిల్లల చేత నినాదాలు చేయించటం వంటి పనులకు చేయరాదని పేర్కొంది. ఎన్నికలకు సంబంధించి ప్రచారంలో చిన్న పిల్లలను భాగం చేస్తే సహించబోమని ఈసీ వెల్లడించింది. రాజకీయనేతలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారంలో చిన్న పిల్లలను ఎత్తుకోవటం, ర్యాలీలో పాల్గొనే ప్రచార వాహనాలపై పిల్లలను ఎక్కించటం, వారికి పార్టీ జెండాలు ఇచ్చి ప్రచారం చేయించటం వంటి చర్యలకు పాల్పడకూడదని ఆదేశించింది. పిల్లలు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఏదైనా రాజకీయ నేత, అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే మాత్రం తమ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు కాదని స్పష్టం చేసింది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు ఈసీ మార్గదర్శకాలను పాట్టించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు.

## పేటీఎంపై సీబీఐ, ఈడీల మౌనం దేనికి: కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** పేటీఎం సబ్సిడరీ కంపెనీ పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై మనీలాండరింగ్ ఆరోపణల తర్వాత కూడా సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఎందుకు మౌనంగా ఉన్నాయో చెప్పాలని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేసింది. 'పేటిఎం వ్యవస్థాపకుడు ప్రధాని మోదీ భక్తుడు. ప్రధానితో సెల్ఫీలు దిగడమే కాకుండా ప్రధానికి అనుకూలంగా ప్రకటనలు కూడా ఇచ్చాడు. ఎన్నికల ర్యాలీల్లోనూ పేటీఎంకు అనుకూలంగా మోదీ మాట్లాడారు. ఏడేళ్లుగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి సహకారం అందింది. ఇప్పుడు కంపెనీపై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. పేమెంట్ బ్యాంకులో అక్రమాలు జరుగుతున్నాయని ఆర్బీఐ ఆంక్షలు విధించిన తర్వాత కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎందుకు మౌనంగా ఉంది. పీఎం మోదీకి సంబంధించిన వాళ్లపై దర్యాప్తు సంస్థలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సు?ప్రియా షినేట్ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. నిబంధనలు పాటించడం లేదన్న కారణంగా ఈ నెల 29 తర్వాత పేటీఎం పేమెంట్ బ్యాంకు ఎలాంటి డిపాజిట్లు సేకరించడానికి వీల్లేదని, వాలెట్‌లలో డబ్బు రీఫిల్ చేయడం కుదరదని ఆర్బీఐ ఇటీవల ఆంక్షలు విధించింది. దీంతో పేటీఎం షేరు స్టాక్‌మార్కెట్‌లలో కుప్పకూలుతూ వస్తోంది. ఈ నాలుగైదు రోజుల్లో ఆ షేరు సుమారు 50 శాతం మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది

# ఉచిత విద్యుత్‌కు లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్:** గృహజ్యోతి పథకానికి రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఆదివారం సీఎం రేవంత్ నేతృత్వంలోని మంత్రి మండలి సమావేశమైంది. ఆరు గ్యారంటీల పథకం అమల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అంగీకరించింది. ఈ పథకంలో భాగంగా నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయనుంది. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 50.99 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో ఉచిత విద్యుత్‌కు 19.85 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 100 యూనిట్లలోపు 12 లక్షల మంది వినియోగిస్తుండగా, మిగిలిన వారు 200 యూనిట్ల లోపు వాడుతున్నారు. వీరికి ఉచిత విద్యుత్ ఇవ్వాలంటే నెలకు రూ.210 కోట్ల మేరకు వ్యయం అవుతుంది.



**జిల్లాల వారీగా ఇలా...**


జీహెచ్ఎంసీ పరిధిలో 18.95 లక్షల మంది దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయగా, వీరిలో 14.04 లక్షల మంది గృహ విద్యుత్ వినియోగదారులు నెలకు సగటున 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. కేబినెట్ ఆమోదంతో వీరందరికీ నెలవారీ విద్యుత్ బిల్లుల నుంచి ఊరట లభించనుంది. అదే విధంగా రంగారెడ్డి జిల్లాలో 5.10 లక్షల దఖాస్తుల్లో 3.99 లక్షల దరఖాస్తులు ఉచిత విద్యుత్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇక మేడ్చల్ జిల్లాలో 2.27 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 1.81 లక్షల మంది వినియోగదారులు 200 యూనిట్ల లోపు విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

# ఛలో నల్గోండకు బీఆర్ఎస్ ప్లాన్

-మొదటి పేజీ తరువాయి

ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ భారీ సభపై ఇప్పటికే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.అసెంబ్లీ ఎన్నికల తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. పూర్తి స్థాయిలో జనం మధ్యకు రాలేదు. తుంటి ఎముక ఆపరేషన్ అనంతరం కోలుకున్న ఆయన త్వరలో గ్రాండ్ రీఎంట్రీ ఇస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఫిబ్రవరి-17న ఆయన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్ కు వచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అప్పటి నుంచి కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉంటారని నేతలు అంటున్నారు. తెలంగాణ భవన్ లో ఆయనకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి.

పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలుపే లక్ష్యంగా.. తొలుత నల్గొండలో భారీ సభకు కేసీఆర్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న నల్గొండ, భువనగిరి గెలుపే లక్ష్యంగా కేసీఆర్ ముందుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. నల్గొండ నుంచే పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పూరించనున్నట్లు తెలుస్తోంది. జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించడాన్ని బీఆర్ఎస్ తప్పుపడుతోంది. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో నిరసన సభ ఏర్పాట్లపై కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం, ఆత్మస్థైర్యం నింపేలా...బీఆర్ఎస్ అగ్రనేతలు వరుస కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు. లోక్ సభ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించిన కేటీఆర్.. ప్రస్తుతం అసెంబ్లీ నియోజకవర్గాల



వారీగా సమీక్షలు చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలకు పదును పెడుతున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం చేసినప్పుడే కృష్ణా, గోదావరి జలాల పంపిణీని కేంద్రానికి అప్పగిస్తున్నట్లు కేసీఆర్ ఒప్పుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అబద్ధపు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారన్న ఆయన...ఈ పుస్తకానికి, ఈ చట్టానికి మీరే రచయిత అని గుర్తు చేశారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి పునాది పడిందే కేసీఆర్ ఎంపీగా ఉన్నప్పుడేనని... టీఆరెఎస్ అభ్యంతరం చెప్పకుండా....కేసీఆర్ ఓటు వేసి చట్టాన్ని ఆమోదింపజేశారని వెల్లడించారు. దీనికి బాధ్యులు కేసీఆర్, కె. కేశవరావు అన్న రేవంత్ రెడ్డి...ఈ చట్టం కావడానికి మొట్టమొదటి కారణం కేసీఆరేనని విమర్శించారు. 811 టీఎంసీల నీళ్లపై పంపకాలు ఎలా జరగాలో ఇరు రాష్ట్రాల సీఎంలతో చర్చించారని...2015 జూన్ 18న ఐఖీఓః సమావేశం నిర్వహించిందని, 299 టీఎంసీలు తెలంగాణకు, 511 టీఎంసీలు కేటాయించేందుకు కేసీఆర్, హరీష్ సంతకాలు పెట్టారని రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్, హరీష్ రావు... చేసిన పాపాలను కప్పిపుచ్చి కాంగ్రెస్ పై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. తెలంగాణకు 50 శాతం వాటా అడగకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారు.

# పార్లమెంట్ సీట్లపై సీనియర్లు గురి

హైదరాబాద్

తెలంగాణ బీజేపీలో ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా అభ్యర్థుల ఖరారులో జాప్యం జరగకుండా చూస్తామన్నారు కానీ ఇంత వరకూ అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించలేకపోయారు. దీనికి కారణం పోటీ తీవ్రంగా ఉండటమే. బీజేపీ సిట్టింగ్ ఎంపీలు స్థానాలు (సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్) మినహాయిస్తే, మల్కాజ్‌గిరితో పాటు జహీరాబాద్, మెదక్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ల కోసం నాయకులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు. మెదక్ నుంచి పోటీకి తాను సిద్ధమైనట్టు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే ఎం. రఘునందన్‌రావు ఇప్పటికే ప్రకటించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేరు కూడా పరిశీలనలో ఉంది. అయితే ఆయన ఇటీవలే రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. అందుకే ఆయన పోటీ చేయకపోవచ్చన్న అభిప్రాయం వినిపిస్తోంది. మెదక్ సీటు కోసం ఇతర పార్టీలకు చెందిన కొంత మంది బీజేపీ పెద్దలతో మాట్లాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. చేవెళ్ల నుంచి పోటీకి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సై అంటున్నారు. ఆయనకు పోటీ పెద్దగా లేదు కానీ.. మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కుమారుడు వీరేందర్ గౌడ్ ప్రయత్నిస్తున్నారు. ఆయన గతంలో చేవెళ్ల నుంచి టీడీపీ తరపున పోటీ చేశారు. ఇక భువనగిరి సీటు తనకే వస్తుందనే ధీమాతో మాజీ ఎంపీ డా.బూరనర్సయ్యగౌడ్ ఉన్నారు. అయితే గత ఎన్నికల్లో పోటీచేసిన భువనగిరి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు కూడా పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. మహబూబాబాద్ టికెట్‌కు తేజావత్ రామచంద్రునాయక్, హుస్సేన్‌నాయక్, దిలీప్‌నాయక్ పోటీ పడుతున్నారు.బీజేపీ తరపున ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు పలువురు సీనియర్లు ప్రయత్నిస్తున్నారు. పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేరు వినిపిస్తున్నా ఆయన పోటీ చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ , గల్లా సత్యనారాయణ, గరికపాటి మోహన్‌రావు పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇటీవల ఆరెస్సెస్ నుంచి పార్టీలో చేరిన వినోద్ రావు కూడా పోటీ చేయాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. నల్లగొండ నుంచి గత ఎన్నికల్లో జితేంద్ర పోటీ చేశారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయనకు అవకాశం లేదని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు




డా.జి.మనోహర్‌రెడ్డి కూడా ఇక్కడి నుంచి పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. పెద్దపల్లి నుంచి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి సోగల కుమార్‌కు మళ్లీ పోటీకి అవకాశం దక్కవచ్చునని చెబుతున్నారు. మహబూబ్‌నగర్ సీటు విషయానికొస్తే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి ప్రయత్నాల్లో ఉన్నారు. మహబూబ్ నగర్ సీటు పరిస్థితి హైకమాండ్‌కు తీర్చలేని పంచాయతీగా మారే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్‌గిరి లోక్‌సభ సెగ్మెంట్ నుంచి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పోటీకి సై అంటున్నారు. ఆయన హైకమాండ్ నుంచి ప్రయత్నిస్తున్నారు. అయితే మల్కాజిగిరి నుంచి పోటీ తీవ్రంగా ఉంది. పి.మురళీధర్‌రావు, పేరాల శేఖర్‌రావు, ఎన్.రామచందర్‌రావు, కూన శ్రీశైలంగౌడ్, డా.ఎస్.మల్లారెడ్డి, టి.వీరేందర్‌గౌడ్, సామ రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి తదితరులు ఇక్కడి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ మల్కాజ్‌గిరి టికెట్ ఇవ్వడానికి వీలుపడని పక్షంలో జహీరాబాద్, మెదక్ నుంచి అయినా పోటీ సిద్ధమే అన్న సంకేతాలు ఈటల ఇచ్చినట్టు సమాచారం. జహీరాబాద్ నుంచి పోటీకి అవకాశం కల్పించాలని కొంత మంది వ్యాపారవేత్తలు ప్రయత్నిస్తున్నారు. వీరశైవ లింగాయత్ సమాజ్‌కు చెందిన జాతీయనేత అశోక్ ముస్తాపురె, అక్కడి ప్రజల్లో గుర్తింపు ఉన్న సోమయప్ప స్వామిజీ, చీకోటి ప్రవీణ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తే.. బీజేపీలో చేరి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ చెబుతున్నారని సమాచారం. మాజీ డీజీపీ కృష్ణప్రసాద్, మరికొందరూ ఇదే సీటుకు పోటీపడుతున్నారు. నాగర్‌కర్నూల్ స్థానానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతిని బరిలో దింపవచ్చునని లేదంటే ఎవరినైనా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకొచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్ ఎంపీగా ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోటీ చేయిస్తే అనూహ్య ఫలితాలు సాధించవచ్చనే చర్చ పార్టీవర్గాల్లో జరుగుతోంది. గత ఎన్నికల్లో పోటీ చేసిన భగవంత్‌రావు పేరు కూడా పరిశీలనలో ఉంది.చాలా నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులు ఉన్నప్పటికీ.. వర్గ పోరాటం పెద్ద సమస్యగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత అంతర్గత సమావేశానికి అమిత్ షా ఒక్క సారి మాత్రమే వచ్చారు. ఇక హైకమాండ్ ఎలాంటి దృష్టి పెట్టలేదు. లోక్ సభ ఎన్నికల కోసం దేశమంతా దృష్టి పెట్టాల్సి రావడంతో తెలంగాణపై ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారు.

## నల్గొండలో నైతికంగా తాము 12 సీట్లు గెలిచాం



నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కేవలం ఒకే సీటు గెలిచిందని... తాము కనుక ప్రచారం చేసి ఉంటే జగదీశ్ రెడ్డి 70 వేల ఓట్ల తేడాతో ఓడిపోయేవాడని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నైతికంగా ఇక్కడ తాము 12 సీట్లు గెలిచామన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగదీశ్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఆయన దోచుకున్నారని ఆరోపించారు. అవసరం లేకున్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర తెలంగాణ కోసం కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిందని ఆరోపించారు. సూర్యాపేటలో తాగేందుకు నీళ్లు లేక మూసీనీళ్లు తాగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో కరవు ఛాయలకు కేసీఆరే కారణమని ఆరోపించారు. మంత్రిగా జగదీశ్ రెడ్డి సాగునీటి ప్రాజెక్టులను ఏనాడూ రివ్యూ చేయలేదన్నారు. అసలు మేం వచ్చి రెండు నెలలు కూడా కాలేదు... అప్పుడే ఎవరితోనో కుమ్మక్కు అవుతామా? అని నిలదీశారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించింది కేసీఆర్ హయాంలోనే అని పేర్కొన్నారు.

## రాంచీకి బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జార?ండ్ రాజధాని రాంచీకి బయలుదేరారు. రాంచీలో రాహుల్ చేపట్టనున్న భారత్ న్యాయ్ యాత్రలో నేడు పాల్గొననున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి రాంచీకి బయలుదేరారు. జార?ండ్‌లో చంపయ్ సోరెన్ నేతృత్వంలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం అసెంబ్లీలో ఈ రోజు బలపరీక్షకు సిద్ధమైన వేళ.. రాష్ట్ర రాజధాని రాంచీలో రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగనుంది. ఉదయం 11 గంటలకు రాంచీలోని ఇందిరాగాంధీ హ్యాండ్లూమ్ ప్రాసెస్ హౌజ్ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. జార?ండ్ అసెంబ్లీలో చంపయీ సోరెన్ నేడు బలపరీక్షను ఎదుర్కోనున్నారు. మనీలాండరింగ్ కేసులో మాజీ సీఎం హేమంత్ అరెస్టు కాగా.. నూతన సీఎంగా చంపయీ ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. ఈనెల 2న జార?ండ్ సీఎంగా చంపయ్ సోరెన్ ప్రమాణం చేశారు. కాగా జార?ండ్ లో రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. సమావేశాల తొలిరోజే చంపయ్ సోరెన్ బలపరీక్ష ఎదుర్కోనున్నారు. జార?ండ్ అసెంబ్లీలో మొత్తం 81 మంది సభ్యులు ఉన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 41 మంది మద్దతు అవసరం ఉంటుంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీల సంకీర్ణ కూటమికి 47 మంది ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. ప్రలోభాలకు లోనవుతారనే అనుమానంతో ఇన్నిరోజులు జార?ండ్ సంకీర్ణ కూటమి ఎమ్మెల్యేలను హైదాబాద్‌లోనే ఉంచారు. హైదరాబాద్ శిబిరంలోని ఎమ్మెల్యేలు నిన్న సాయంత్రమే రాంచీ చేరుకున్నారు. కొందరు తిరుగుబాటు చేస్తారన్న ప్రచారాన్ని మంత్రి ఆలంగీర్ ఆలం తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యేలంతా ఐక్యంగా ఉన్నారని స్పష్టం చేసిన చేశారు.

## అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి



**నిజామాబాద్:** అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు నిజామాబాద్ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ సముదాయంలో ప్రజాపాలనపై ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సమస్యలు, కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను తీర్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందన్నారు. అధికారులు ఏదో మొక్కుబడిగా కాకుండా నిర్లక్ష్యాన్ని వీడి, జవాబుదారీ తనంతో అత్యంత పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి ఆ డాటాను డిజిటలైజ్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## అన్నా మీరు ఎప్పుడైనా మేడారం జాతరకు వచ్చారా?



-మొదటి పేజీ తరువాయి

మారింది. సీతక్క ప్రశ్నించగా... పొన్నం తన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

**తెలంగాణ ఏర్పాటు కావాలని మొక్కుకున్నాను**

అన్నా... ఎప్పుడైనా మేడారం జాతరకు వచ్చారా? అని మంత్రి సీతక్క అడగగా... చాలాసార్లు వచ్చాను కానీ, చిన్నప్పటి విషయాలు జ్ఞాపకం లేవు కానీ... తాను ఎంపీ అయ్యాక తెలంగాణ ఏర్పాటు కావాలని 2013లో సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2014 ఫిబ్రవరి 13న విభజన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన రోజునే ఇక్కడ మేడారంలో వనం నుంచి దేవతలు గద్దెల వద్దకు వచ్చారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు మంత్రులు ఉద్యమం నాటి జ్ఞాపకాలను పరస్పరం పంచుకున్నారు. అమ్మవార్లకు మహిమలు ఉన్నాయని చెప్పేందుకు ఎన్నో నిదర్శనాలు ఉన్నాయని సీతక్క అన్నారు. లక్షలాది మంది మేడారంకు వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళుతున్నారంటే అది అమ్మవారి దయ మాత్రమే అన్నారు.

**మేడారం జాతరకు జాతీయ గుర్తింపు రావాలన్న సీతక్క**

మేడారం మహా జాతరకు జాతీయ హెూదా గుర్తింపు రావాల్సి ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఆసియా అతిపెద్ద గిరిజన జాతరకు అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఈ జాతర జరుగుతుందన్నారు. రూ.105 కోట్లతో మేడారం జాతర పనులు చేపట్టినట్లు తెలిపారు.

**ఆరువేల ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్న పొన్నం**

మేడారం జాతరకు ఆరువేల ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతర కోసం ప్రభుత్వం... ఆర్టీసీకి 2.25 కోట్ల రూపాయల నిధులు మంజురు చేసినట్లు తెలిపారు. మేడారంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సంపాదకీయం

# పౌర చట్టమే పరిష్కారం

మోడీ హయాంలో ఎవరూ సాధించలేం అనుకున్నవి సాధించారు. కశ్మీర్ లో ఆర్టికల్ 370 రద్దు అవుతుందని ఎవరూ అనుకోలేదు. ట్రిపుల్ తలాక్ రద్దును ఎవరూ ఊహించలేదు. రామమందిరం సఫలీకృతం అవుతుందని ఎవరూ ఊహించలేదు. ఈ దేశంలో ఇవి జరగవు అన్న నిరాశలో ఉన్న జనానికి మోడీ నేను ఉన్నానని సాధించి నిరూపించారు. చట్టసభల్లో 3వ వంతు రిజర్వేషన్లను కూడా మోడీ సాధించారు.మరి ఇన్ని సాధించిన మోడీకి ఇంపార్టెంట్ 'యూసీసీ'పై పడ్డారు. అందరికీ ఒకే పౌరసత్వం అనేది ఇప్పుడు బీజేపీ ముందున్న అతిపెద్ద సవాల్. కులం, మతం ప్రాతిపదికన విభజించిన ఈ దేశంలో ఇదే అతిపెద్ద సవాల్ గా ఉంది. పెద్ద ఉదారవాదులంతా యూసీసీని వ్యతిరేకిస్తున్నారు. యూసీసీని అమలు చేసే అవకాశాలు మెండుగా వచ్చాయి.ప్రయోగాత్మకంగా ముందు ఉత్తరాఖండ్ లో అమలు చేయబోతున్నారు. శుక్రవారం ఫిబ్రవరి 2న ఐదుగురితో కమిటీ ప్రభుత్వానికి తన నివేదిక ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో దీన్ని ఆమోదించబోతున్నారు. ఆ తర్వాత ఫిబ్రవరి 5 నుంచి 8 మధ్య అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి బిల్లు ఆమోదించనున్నారు.2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫార్మ్? సివిల్? కోడ్?) వ్యవహారం మళ్లీ ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు అనేక మంది బీజేపీ నేతలు యూసీసీ కోసం ప్రచారాలు చేస్తున్నారు. ఇండియాలో యూనిఫార్మ్? క్రిమినల్? కోడ్? ఇప్పటికే అమల్లో ఉంది. అంటే.. నేరానికి పాల్పడే వారికి మతం, సమాజం వంటి అంశాలతో సంబంధం లేకుండా శిక్షలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి కూడా ఒకరకంగా ఇలాంటిదే! కానీ చాలా క్లిష్టమైన విషయం. ప్రజల వ్యక్తిగత వ్యవహారాలైన పెళ్లి, విడాకులు, ఆస్థి పంపకాలు, దత్తత వంటి అంశాల్లో మతానికి సంబంధం లేకుండా ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావడమే యూనిఫార్మ్? సివిల్? కోడ్?.ఇండియాలో ప్రస్తుతం మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో ఒకే ఒక్క చట్టాన్ని తీసుకురావడం ఈ యూసీసీ.రాజ్యాంగాన్ని రచించిన వారు ఆర్టికల్? 44లో ఈ ఉమ్మడి పౌర స్మృతిని ప్రస్తావించారు. దేశ ప్రజల ఉమ్మడి పౌర స్మృతి కోసం ప్రభుత్వం ప్రయత్నించాలని పేర్కొన్నారు. అయితే.. ఈ అంశంలో ఉన్న సున్నితత్వాన్ని గ్రహించిన రాజ్యాంగ రూపకర్తలు.. యూసీసీని అమలు చేసే విషయంలో ప్రభుత్వానికే స్వేచ్ఛనిచ్చారు.వాస్తవానికి ఈ యూనిఫార్మ్? సివిల్? కోడ్?పై ప్రభుత్వాలు మాట్లాడటం ఇది కొత్త విషయం ఏం కాదు. బీజేపీ కన్నా ముందే.. కేంద్రంలోని చాలా ప్రభుత్వాలు చాలాసార్లు ఈ ఉమ్మడి పౌర స్మృతిపై చర్చలు జరిపాయి. కానీ ఇప్పటివరకు యూసీసీ కార్యరూపం దాల్చలేదు. ఎందుకంటే.. యూసీసీని అమలు చేయడం చాలా కష్టమనే చెప్పుకోవాలి.ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవు భారత దేశం. ఇక్కడ చాలా వరకు అంశాలు మతాలు, ఆచార వ్యవహారాలతో ముడిపడి ఉంటాయి. హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులకు వేరువేరుగా చట్టాలు ఉన్నాయి. పెళ్లి నుంచి విడాకుల వరకు, ఆస్థి పంపకం నుంచి డబ్బు విషయం వరకు అన్నింటికీ వేరువేరు చట్టాలు ఉన్నాయి. అలాంటి భారత దేశంలో యూసీసీని అమలు చేయాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇండియాకు యూసీసీ అవసరం ఉందని, దానికి మద్దతిచే వారు చెబుతుంటారు. ఉమ్మడి పౌర స్మృతితో లింగ సమానత్వం ఏర్పడుతుందని, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు. ఇది నిజమే. ఉమ్మడి స్మృతితో సమాన హక్కులు లభిస్తాయి. మహిళలకు వ్యతిరేకంగా ఉన్న కొన్ని సున్నితమైన, వివాదాస్పదమైన అంశాలను సైతం తొలగించవచ్చు.మరోవైపు యూనిఫార్మ్? సివిల్? కోడ్?తో దేశం మొత్తం ఒక్కటవుతుందని, ఐకమత్యంతో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, ప్రజల్లో లౌకికవాదం పెంపొందుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.యూసీసీని అమలు చేయడమే అతిపెద్ద ప్రతికూల విషయం అని విమర్శలు అంటుంటారు. భిన్న మతాలు, ఆచారాలకు నిలవు అయిన ఇండియాలో యూసీసీ వంటి చట్టాల అమలు అసాధ్యమని, ఒక వేళ అమలు చేసినా.. ప్రజల మత స్వేచ్ఛపై భారీ ప్రభావం పడుతుందన్నది విమర్శకుల వాదన.మరోవైపు ఉమ్మడి పౌర స్మృతితో మైనారిటీలపై అధిక ప్రతికూల ప్రభావం పడుతుందని విమర్శలు అంటున్నారు. ఇప్పుడున్న వ్యక్తిగత చట్టాలు.. మతాల అనుగూణంగా ఉన్నాయని, వాటినే ప్రజలు అమలు చేస్తున్నారని చెబుతున్నారు. వీటి స్థానంలో యూసీసీని తీసుకొస్తే.. మైనారిటీలకు ఉన్న ప్రత్యేక హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. వీటిని పరిగణలోకి తీసుకుని యూనిఫార్మ్? సివిల్? కోడ్?ను రూపొందించినా.. క్షేత్రస్థాయిలో అమలు చేయడం కష్టమని స్పష్టం చేస్తున్నారు.దేశంలోని పార్టీలు.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ యూసీసీని వాడుకోవడం దురదృష్టకరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తమతమ నియోజకవర్గాల్లో ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు, తరచుగా ఈ యూనిఫార్మ్? సివిల్? కోడ్? అంశాన్ని లేవనెత్తి, ఈ ప్రయోజనాలుంటాయి.. ఆ ప్రయోజనాలంటూయని వారికి చెబుతున్నారని అంటున్నారు.ఇలా ప్రతిసారి రాజకీయాలు అడ్డుపడుతుండటంతో.. ఉమ్మడి పౌర స్మృతిపై అసలైన, అవసరమైన చర్చలు తగ్గిపోతున్నాయన్నది విశ్లేషకుల మాట. ఫలితంగా యూసీసీలోని సానుకూల, ప్రతికూల అంశాలపై చర్చలు జరగటం లేదన్నది వారి అభిప్రాయం.

# కమ్యూనిస్టు పార్టీలకు ఇది మంచి తరుణం!



మన దేశంలో కాంగ్రెస్, భాజపా, ప్రాంతీయ పార్టీలు – అన్నీ పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా ఉన్నవే. జాతీయరంగంలోని పరిశ్రమలు దిగజారటానికి కాంగ్రెసు దోహదం చేసింది. కొన్ని ప్రైవేటుపరం చేసింది, కొన్నిటిని మూసివేసింది. భాజపా మరో ముందడుగు వేసి, ప్రభుత్వ సంస్థలన్నిటినీ ప్రైవేటుపరం చేయడానికి పూనుకుంది. ఉత్పత్తిరంగమంతా బడా వ్యాపారుల చేతుల్లోకి వెడుతోంది. వీళ్ళలో చాలామంది ఈ పార్టీల నాయకులకి బినామీలే. దీంతో శ్రామికవర్గాలు, సన్నకారు, కౌలు రైతులు, చిరువర్తకులేగాక, మధ్యతరగతి ప్రజలు కూడా ఇబ్బందులకి గురవుతున్నారు. దేశంలో వ్యవసాయం దెబ్బతిన్నది, నిరుద్యోగం పెరుగుతున్నది. చిన్న, మధ్యతరగతి పరిశ్రమల్ని ప్రోత్సహించి నిరుద్యోగాన్ని తగ్గించడం, ఉత్పత్తుల్ని పెంచడం, ధరల నియంత్రణకి కృషి చేయవలసిన ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్టున్నాయి. విద్యావ్యవస్థ కూడా దిగజారుతున్నది. ప్రభుత్వరంగ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యా నాణ్యత కొరవడింది. నూతన విద్యావిధానం విద్యా ర్థులు చదువు మానివేసినా సర్టిఫికెట్లు, డిప్లమాలు ఇస్తామంటూ మానివేయడాన్ని ప్రోత్సహిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. మన ప్రభుత్వ వైద్యశాలల పరిస్థితి రోజురోజుకి దిగజారుతుందేగాని మెరుగు పడటం లేదు. ఏ వైద్యశాల చూసినా వైద్యులు గాని, సహాయ సిబ్బంది గాని ఉండవలసిన దానికన్నా సగం కూడా లేరు. పౌరహక్కుల పరిస్థితి ఎలావుందో తెలిసిందే. ప్రజలు తమ సమస్యలకై ఉద్యమించినా పోలీసులు విరుచుకుపడుతున్నారు. రాష్ట్రంలో అరాచకశక్తులు విజృంభిస్తున్నా పట్టించుకోని పోలీసులు, చట్టాల్ని ఉల్లంఘించి మరీ ఈ దాడుల్ని కొనసాగిస్తున్నారు. సమాజంలో మహిళలపై, ప్రత్యేకించి పేద, దళిత వర్గాల మహిళలపై లైంగికదాడులు, హత్యలు పెరిగాయి. మన రాష్ట్రంలో ఇప్పుడు ప్రముఖ పార్టీలలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్ద మార్పేమీ ఉండదు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే, ఆ పార్టీకి ప్రత్యక్షంగానో పరోక్షంగానో మద్దతు పలుకుతున్నారు. కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ సమాఖ్య స్ఫూర్తిని దిగజార్చి రాష్ట్ర అధికారాల్ని లాగేసుకుంటున్నా ప్రాంతీయ పార్టీలు నోరెత్తలేని పరిస్థితిలో ఉన్నాయి. ప్రజలకి వేరే అవకాశం లేక వాటిలో ఏదో ఒక దానిని గెలిపిస్తున్నారు. ఢిల్లీలో ప్రత్యామ్నాయంగా ఆమ్ ఆద్మీపార్టీ కనిపిస్తే గెలిపించారు. మన రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు పార్టీలే. సమస్యలపై అవగాహన కలిగి, ఉద్యమాలు చేసిన పార్టీలు. కమ్యూనిస్టు పార్టీలు కొద్ది సీట్లకి పోటీచేసినా, అధికారంలోకి రారు కాబట్టి పెద్దగా ఓట్లుపడే అవకాశం ఉండదు. అలా కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీలు, మార్క్సిస్టు%--%లెనినిస్టు పార్టీలతో సహా అన్నీ కలిసి అన్ని స్థానాలకు పోటీ చేస్తే, అధికారంలోకి రాగలిగే బలమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి కనుక గెలిచే అవకాశాలు ఎక్కువ. ఇప్పటికీ ప్రజలలో కమ్యూనిస్టు పార్టీలే మేలు చేస్తాయనే భావన, వారి పట్ల అభిమానం ఉంది. కలిసి అన్ని సీట్లకు పోటీ చేస్తే తప్పకుండా పరిస్థితులు మారతాయి. ముందుగా మీమీ భేషజాలని పక్కనబెట్టి, ఎట్టి పరిస్థితుల్లోనూ కలిసే పోటీచేయాలని ప్రతి పార్టీ స్థిర నిర్ణయం తీసుకుంటే అది అసాధ్యమేమీకాదు. సమస్య వచ్చినప్పుడు చర్చించుకుని, ఇచ్చిపుచ్చుకునే ధోరణి అనుసరిస్తే పరిష్కారం దొరుకుతుంది. తద్వారా సీట్ల సర్దుబాటు కూడా సాధ్యమవుతుంది. మార్పు మొదలు కావాలి. అది ఇప్పుడే ఎందుకు కాకూడదు? కమ్యూనిస్టులకి ఉద్యోగులు, కార్మికులు, రైతులు, రైతుకూలీలు, యువత, విద్యార్థులు, మహిళలందరిలో ఎంతోకొంత పలుకుబడి ఉంది, సభ్యులున్నారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ కలిస్తే ఆ సంఖ్య బాగానే ఉంటుంది. నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి పోటీచేస్తున్నా, అన్ని పార్టీలు కలిసికట్టుగా ఉమ్మడి ప్రచార కమిటీని ఏర్పాటు చేసి పనిచేయవచ్చు. కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావటానికి ఇదే మంచి అవకాశం. ముందు షరతులు లేకుండా, స్వేచ్ఛగా చర్చలు జరిపి, ఒక కూటమిగా ఈ ఎన్నికలలో పోటీచేసి పోరాడితే, తప్పక విజయవంతమౌతారు. ప్రజలకి మేలైన పాలనని అందించగలుగుతారు.

# ప్రజాసేవలోకి పదండి

'రానున్న వెయ్యి సంవత్సరాల దాకా గుర్తుండిపోయే ఘట్టం' అని అన్నారు ప్రధాని నరేంద్రమోదీ. అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం తరువాత మాట్లాడుతూ మోదీ మత, జాతీయ, సాంస్కృతిక ఉద్వేగాలను మేళవిస్తూ ప్రసంగించారు. రామాలయ ఆరంభం జాతీయ వేడుక అన్నారాయన. బానిసత్వపు సంకెళ్ల విచ్ఛేదన జరిగింది కూడా ఇప్పుడే అన్నారు. ఆయన ప్రస్తావించినట్టే, భారతదేశంలోను, ప్రపంచంలోని అనేక దేశాల్లోనూ సోమవారం నాటి కార్యక్రమం ఆనందోత్సాహాలను, గర్వభావనను నింపి ఉంటుంది. అయోధ్య నేపథ్య వివాదాలతో నిమిత్తం లేకుండా అనేక మంది సాధారణ హిందువులు బాలరామ ప్రాణప్రతిష్ఠను గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమంగా పరిగణిస్తూ వేడుక జరుపుకుంటున్నారు. దేశంలో ఐక్యతను, జాతీయ భావనను రామాలయం పటిష్ఠం చేస్తుందన్న నరేంద్రమోదీ ఆకాంక్షను ఆహ్వానించవలసిందే. రామాలయ కార్యక్రమం ప్రశాంతంగా, సర్వసమ్మతితో జరుగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన, భారతీయ సమాజంలోని సమైక్యభావాన్ని నొక్కి చెప్పారు. వందలాది ఏళ్ల నుంచి ఉన్నదని చెబుతున్న వివాదం, కనీసం ముప్పాతికేళ్లుగా కొనసాగుతున్న వివాదం ఒక కొలిక్కి రావడం సంతోషించదగినదే అయినప్పటికీ, ఈ ప్రయాణం ఏమంత ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా లేకపోవడం చరిత్ర చెబుతున్న సత్యం. భారతీయ సమాజంలో పరస్పరత, సామరస్యం, సహిష్ణుత నిరంతరం కొనసాగాలని కోరుకునేవారికి గతంలోని అప్రియమైన ఘటనలు స్ఫురించి బాధిస్తాయి. ఆ దూరాన్ని, వేదనను తగ్గించడానికి అనంతరకాలంలో జరిగే ప్రయత్నాలే దేశ సామాజిక నిర్మితిని దృఢపరుస్తాయి. భారతీయ సంస్కృతిలో, పౌరాణిక స్మృతిలో అవిభాజ్య పాత్ర అయిన శ్రీరాముడికి సంబంధించిన ఆలయ నిర్మాణ ప్రస్థానంలో రాజకీయాలు ముడిపడి ఉండడం విచారకరమే. కొన్ని సామాజిక, సాంస్కృతిక సంస్థలు, వాటితో కలసి ప్రయాణించే రాజకీయ సంస్థ, రామాలయ నిర్మాణ ఉద్యమంలో భాగస్వాములుగా ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా, వివాద భాగస్వాముల మధ్య సంప్రదింపులను కొనసాగించి, న్యాయస్థానాలకు వెలుపల ఒక అంగీకారాన్ని సాధించి ఉంటే అది ఉత్తమమైన పరిష్కారం అయి ఉండేది. అయోధ్య ఉద్యమంతో పాటు, భారతీయ జనతాపార్టీ బలపడుతూ పోవడం రాజకీయాల ప్రమేయాన్ని స్పష్టం చేసింది. ఒకనాడు రథయాత్రలు నిర్వహించినవారు, తరువాత, న్యాయవ్యాజ్యాలలో పాల్గొన్నవారు మునుపటి తరానికి చెందిన హిందూత్వ, రాజకీయ నేతలు కాగా, చివరగా సుప్రీంకోర్టు తీర్పు ద్వారా సమస్య ముగింపునకు వచ్చింది. కానీ, ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్రతిష్ఠ, కీర్తి అంతా ప్రస్తుత నరేంద్రమోదీకి సంక్రమించడం విశేషం. ఆలయ నిర్మాణం ఇంకా అసంపూర్తిగా ఉండగానే, ప్రాణ ప్రతిష్ఠను ఇప్పుడు సంకల్పించడం వెనుక రానున్న ఎన్నికల దృష్టి ఉన్నదేమోనన్న విమర్శ వింటున్నాము. రామాలయ ఉద్యమంలో పాల్గొన్న రాజకీయపార్టీకి ఇది ఎన్నికల ప్రయోజనాలను అందించే సందర్భం కావడం సహజమే. రాజకీయాలు ఉన్నాయని ప్రత్యర్థులు విమర్శించడం కానీ, లేవని బీజేపీ నిరాకరించడం కానీ అనవసరం. సోమవారం నాడు అయోధ్యలోనూ, అనేక రాష్ట్రాలలోను జరిగిన కార్యక్రమాల తీరు చూస్తే, ఇవి ప్రభుత్వ కార్యక్రమాలేమో అనిపించేట్టుగా జరిగాయి. మత, పౌర జీవనాల మధ్య సరిహద్దు చెరిగిపోయినట్టు కనిపించింది. అనేకులు కోరుకుంటున్న 'హిందూ రాష్ట్రం' వాస్తవరూపం ధరించిందేమో అనిపించింది. భారతీయ ప్రజాజీవనంలో వేగంగా వస్తున్న ఈ మార్పులు మున్ముందు ఎటువంటి ప్రభావాలను కలిగిస్తాయో చూడాలి. విజయోత్సాహంతో పాటు వినయం కూడా ఉండాలని చెబుతూ, ఇక అభివృద్ధి మీద దృష్టి పెడదామని ప్రధాని పిలుపు ఇచ్చారు. సమర్థమైన, అద్భుతమైన, దివ్యమైన భారత్‌ను నిర్మించడానికి శపథం తీసుకోవాలని ఆయన కోరారు. రాముని తలపు కేవలం వ్యక్తి మనసులోనే కాదు, సామాజిక చేతనలో భాగం కావాలని అన్నారు. ఐక్యత, ఏకోన్ముఖ చింతన సంఘాన్ని బలశాలిని చేస్తాయనడంలో సందేహం అక్కరలేదు. ఆ సమష్టి తనం అందరి మంచికి ఉపయోగపడితే అంతకంటే కావలసినదేమున్నది? అయితే, భావనలు, ఉద్వేగాలను సంతృప్తిపరచడం సులభమే కానీ, భౌతికమయిన, వాస్తవమయిన ఆకాంక్షలను నెరవేర్చడం సులువు కాదు. అధిక ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, నల్లధనం వంటి అనేక సమస్యలు మోదీ అనేకమార్లు ప్రస్తావించినవే. వాటిమీద ఇక దృష్టి పెట్టాలి. పదిరోజులుగా దేశంలోని వివిధ దేవాలయాలలో రకరకాల పరిచర్యలు, పూజలు చేసి, తన నిష్ఠను ప్రదర్శించిన మోదీ, ప్రజాజీవితంలోని వాస్తవ సమస్యల మీద కూడా అదే కట్టుబాటును ప్రదర్శించడానికి ప్రయత్నించాలి. మాధవ సేవ ఘట్టం ముగిసింది కాబట్టి, మానవసేవలోకి ఉద్యమించాలి.

# ఉలిక్కి పడిన విశాఖ

ప్రశాంతతకు మారుపేరు విశాఖ నగరం. అందుకే ఎటువంటి వారైనా అక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగరనగరం చరిత్ర మసకబారుతోంది. నేర సంస్కృతి పెరుగుతోంది. విశాఖలో శాంతిభద్రతల పరిస్థితులపై ఆందోళన వ్యక్తమవుతోంది. నేరాల సంఖ్య పెరుగుతుండడంతో సామాన్యులు సైతం బెంబేలెత్తిపోతున్నారు. ఓ మెజిస్ట్రేట్ స్థాయి అధికారి అయినా తహసిల్దారును ఇంటి ముందే చంపేయడం మునుపెన్నడు చూడలేదు. ఈ ఘటన జరిగి 24 గంటలు దాటుతున్నా నిందితులను పోలీసులు పట్టుకోలేదు. ఇప్పటికే గుర్తించాం అని మాత్రమే చెబుతున్నారు. హత్య చేసిన తర్వాత ఎయిర్ పోర్టుకు వెళ్లి ఫ్లైట్ కూడా ఎక్కారు అన్న అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. అంటే భారీ ప్రణాళికతోనే తహసీల్దారును హత్య చేశారని తెలుస్తోంది.అయితే విశాఖకు నేర సంస్కృతి పాకి కొద్ది నెలలు అవుతోంది. ఎంపీ సత్యనారాయణ కుటుంబాన్ని కిడ్నాప్ చేశారు. రెండు రోజుల పాటు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. కానీ ఈ కేసులో నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టలేదు. కనీసం ఏం జరిగిందో కూడా వివరణ ఇవ్వలేదు. ఏవేవో కట్టు కథలు చెప్పి పోలీసులు మమ అనిపించేశారు. అటు ఎంపీ సత్యనారాయణ సైతం ఇది ఇక్కడ నుంచి జరిగింది కాదని.. ఎక్కడి నుంచో.. ఎవరో జరిపించారని తేలిగ్గా తీసుకున్నారు. ఇప్పుడు తాజాగా తహసిల్దార్ హత్యలో సైతం పోలీసులు సరిగ్గా వ్యవహరించలేదన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీని వెనుక చాలా రకాల అనుమానాలు ఉన్నాయి.2019కి ముందు విశాఖ నగరం ప్రశాంతంగా ఉండేది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర ప్రాంతాల నాయకుల తాకిడి పెరిగింది. రాజధాని అంశం తెరపైకి వచ్చింది. విశాఖకు రాజధాని రాకమునుపే నేరాలు ప్రవేశించాయి. భూ కబ్జాలు, దోపిడీలు పెరిగాయి. అల్లరిమూకలకు నేతలే ప్రోత్సహిస్తున్నారన్న కామెంట్స్ కూడా ఉన్నాయి. భూకబ్జాలు, సెటిల్మెంట్లు పెరిగాయి.ఈ రెండు అంశాలు రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నాయి. అందులో భాగంగానే నేరాలు పెరుగుతున్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం సీరియస్ గా తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది.సాధారణంగా విశాఖ నగరంలో ఉత్తరాధి వారి సంఖ్య అధికం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉండడంతో వాటిలో ఉద్యోగ,ఉపాధి నిమిత్తం ఉత్తరాధి రాష్ట్రాల నుంచి ఎక్కువమంది విశాఖ వస్తుంటారు. దీనికి తోడు సుదీర్ఘ సముద్రతీరం ఉంది. కానీ ఎన్నడూ నేర సంస్కృతి పెరగలేదు. నగర ప్రజల ప్రశాంతతకు భంగం వాటిల్లే ఏ ఘటన జరగలేదు.కానీ గత ఐదు సంవత్సరాలుగా.. ముఖ్యంగా జగన్ సర్కార్ విశాఖను రాజధానిగా ప్రకటించిన తరువాత జరుగుతున్న ఘటనలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. కడప సంస్కృతి సాగరనగరంలో తెరపైకి వస్తుండడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది.తాజాగా తహసిల్దార్ హత్య వెనుక భూ వివాదాలు ఉన్నాయని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి స్వస్థలం శ్రీకాకుళం. ఆయన ఉత్తరాంధ్రలో పని చేశారు. ప్రస్తుతం విజయనగరం బదిలీ అయ్యారు. ఇలా బాధ్యతలు తీసుకున్నారో లేదో.. అదే రోజు ఇంటి వద్దకు వచ్చి మరి హత్య చేయడం ఆషామాషీ విషయం కాదు. అయితే ఈ తరహా ఘటనలు ఉత్తరాంధ్రకు కొత్తగా కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో ఇతర జిల్లాల నేతల పెత్తనం ఎక్కువైంది. ఇక్కడ భూములను, విలువైన ఆస్తులను అక్రమంగా రాయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హత్యలు, కిడ్నాప్ లు వంటి నేర సంస్కృతి పెరుగుతుండడం మాత్రం ఉత్తరాంధ్ర ప్రజలను, ముఖ్యంగా విశాఖ నగరవాసులను కలవరపెడుతోంది. అయితే పోలీస్ శాఖ బేల చూపులు చూస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం ఇలానే ఉదాసీనంగా వ్యవహరిస్తే మాత్రం సాగర నగర చరిత్ర మసకబారే అవకాశం ఉంది

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగునో?





## పంచగుడి నుండి ముధోల్ వరకు రోడ్డు అధ్వానం
## పట్టించుకోని అధికారులు, నాయకులు
## తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం లోని పంచగుడి నుండి ధర్మోర, వట్టోలి, వాస్తాపూర్, జోహార్ పూర్, అబ్దుల్లాపూర్, కనకాపూర్, వడ్తాల్, బోరేగం, విటోలి,తండా విట్టోలి, మీదుగా ముధోల్ వరకు ఉన్న రోడ్డు మరీ దారుణంగా తయారయింది. దాదాపు పది సంవత్సరముల క్రితం వేసిన రోడ్డు కనీసం ఇప్పటి వరకు ఆ రోడ్డు గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. సుమారు 5-6 గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డు మీదుగా ప్రయాణము చేస్తూ ఉంటారు. రోడ్డు ఎంత గుంతల మయం అయినా కనీసం పట్టించుకోరు. పేరుకి మండలానికి చెందిన పెద్ద పెద్ద పదవుల్లో ఉన్న నాయకులు ఇదే ప్రాంతానికి చెందిన వారు కావడం గమనార్హం. మరి ఆ పదవుల్లో ఉన్న నాయకులు ఈ రోడ్డు గురించి ఎందుకు పట్టించుకోవడం లేదో అని, ఆ ప్రాంతాల ప్రజలంటే అంత చిన్న చూపా అని చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఆ నాయకులను, అధికారులను విమర్శిస్తున్నారు. గ్రామాలలో ఛోటా, మోటా నాయకులేమో మా లీడర్ గొప్ప అంటే మా లీడర్ గొప్ప అని వారి భజనలు చేస్తారు. కానీ ఈ రోడ్డు గురించి మాత్రం పట్టించుకోరు. ఆ గుంతలు ఉన్న రోడ్డు మీద వాహనాలు కానీ ప్రజలు కానీ ప్రమాదాలకు గురైతే అప్పుడు ఎక్కడా లేని మానవత్వం బయటకు వస్తుంది. అదే ముందే జాగ్రత్త పడి రోడ్డు వేస్తే ప్రమాదాలు జరగకుండా చూడవచ్చు. ఇకన్నైనా స్థానిక నాయకులు, అధికారులు వెంటనే స్పందించి చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మీద ప్రమాదాలకు గురికాకుండా వెంటనే పంచగుడి నుండి ముధోల్ వరకు ఉన్న రోడ్డు వేయాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఆర్ అండ్ బి ఏఈ రఘువంశీకి వివరణ కోరగా వివరణ..**

సీఆర్ఎఫ్ పథకంలో డబుల్ లైన్ రోడ్డు కోసం ప్రతిపాదన పంపడం జరిగింది. రోడ్డు కూడా మంజూరు అయ్యింది. రెండు మూడు నెలల్లో పనులను ప్రారంభిస్తామని అన్నారు.

# పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్‌ను ఆవిష్కరించిన ఏఐఎస్బి




**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో ఏఐఎస్బి ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు ఏఐఎస్బి పదో తరగతి మోడల్ పరీక్షను నిర్వహిస్తుందని అన్నారు. విద్య రంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటంలతో ముందుకెళ్తున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి విద్యార్థులు చదువులో కూడా ముందుండాలని కోరుకుంటూ మంచిర్యాల జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బి)జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ అన్నారు. విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకత, నైపుణ్యతను వెలికితీయాలనే లక్ష్యంతో ఏఐఎస్బి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ పరీక్షకు జిల్లాలో ఉన్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండల కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక





**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శిగా సుధీర్ రెడ్డి, ఎస్సీ సేల్ ఎర్రన్న, ఎస్టీ సేల్ అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్, మైనార్టీ సేల్ అధ్యక్షుడిగా మౌలనా, బీసీ సేల్ అధ్యక్షుడు సాయినాథ్, రైతు సంఘం నూతన అధ్యక్షుడుగా సాయినాథ్, ముత్యం రెడ్డీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి నాయకులు మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించడంతో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు సైనికుడిగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికకు సన్నాహక సమావేశం

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికిన యువనేత మాదిరి ప్రిథ్వీరాజ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** మెదక్ పార్లమెంట్ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ఆదివారం పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి, కుర్రా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నాగేష్ యాదవ్, తదితరులు హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావుకి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో తామంతా పార్టీ విజయం కోసం కృషి చేస్తామన్నారు.

# నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

## కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్





**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్లో భవ్యాస్ తులసివనం, నవోదయ కాలనీ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను నేడు పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. అనంతరం డివిజన్లో నెలకొన్న స్థానిక సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించాల్సిందిగా జగదీశ్వర్ గౌడ్ కోరడం జరిగింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వెంటే తాను ఎల్లవేళలా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు శిరీష సత్తూర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవస్ యోజన కోర్ కమిటీ సమావేశానికి హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** భారతీయ జనతా పార్టీ జహిరాబాద్ పార్లమెంట్ ప్రవస్ యోజన కొరుకమిటి మీటింగ్ లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ కోర్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్ చూక్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో శాసనసభ్యులు వెంకటరమణ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఎండేలా లక్ష్మీనారాయణ, మురళీధర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ భాధం మహిపాల్ రెడ్డి, అందోల్ నియోజకవర్గం కన్వీనర్ మఠం చంద్రశేఖర్, నారాయణఖేడ్ కన్వీనర్ రజినీకాంత్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సంగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు, కులకర్ణి, జహిరాబాద్ పార్లమెంట్ మూడు జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ప్రవస్ యోజన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మారేడుపల్లిలో బీజేపీ ఛాయ్ పే చర్చ

**సికింద్రాబాద్ :** మరోసారి మోడీ ప్రభుత్వం అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి, బీజేపీకి తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ మొదలైనట్లు మధ్యప్రదేశ్ బీజేపీ ఇంచార్జ్ మురళీధర్ రావు స్పష్టం చేశారు.. సిద్ధాంతాలు,కార్యకర్తలే పట్టుకొమ్మలు గా నమ్ముకున్న ఏకైక పార్టీ బీజేపీ అని వెల్లడించారు.. మారేడు పల్లిలో జరిగిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా స్థానికులు 1000 సంవత్సరాల కిందటి పురాతన శాలివాహన నాణాన్ని ఆయనకు బహూకరించారు..

## నూతన మెడికల్ కాలేజికి 108 కోట్లు : మంత్రి తుమ్మల

**ఖమ్మం :** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ అడ్మిషన్స్,అవసరాలు,సమస్యలు తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తాత్కాలిక కాలేజీగా పాత కలెక్టరేట్ ఏర్పాటు చేసి నడిపిస్తున్నము. వారి వసతులు సౌకర్యాలు తెలుసుకొని భవిష్యత్తులో నూతన నిర్మాణానికి కావాల్సిన స్థలం, భావనల విషయంలో కలెక్టర్ ,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నివేదిక తయారు చేయాలి. 108 కోట్లతో నూతన మెడికల్ కాలేజీ నిర్మాణానికి నిధులు వస్తాయి. అందువల్ల భవిష్యత్ తరాలు మెచ్చే విధంగా అందరికీ సౌకర్యవంతమైన మెడికల్ కాలేజీ నిర్మించాలని అన్నారు.

## ప్రధాని మోడీ విధానాలు మార్చుకోవాలి

**పెద్దపల్లి :** ప్రధాని మోడీ తన పరిపాలనా విధానాలు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని మార్చేదేనని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్మిక, ఉద్యోగ సంఘాల జిల్లా సదస్సు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, టిఎన్టియుసి, ఏఐఎఫ్టియు సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి సునీల్, ఎరవెల్లి ముత్యంరావు, రమేష్, కే.విశ్వనాథం, బి.అశోక్, తోకల రమేష్, కంది చంద్రయ్య, రాములు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## వేములవాడలో మహానిత్యఅన్నదాన సత్రం11వ వార్షికోత్సవ కార్యక్రమం



వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్: రాజరాజేశ్వరి మున్నూరు కాపు (కాపు) చారిటబుల్ ట్రస్ట్ వేములవాడ 11వ వార్షికోత్సవ కార్యక్రమం ఆదివరం మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ దర్శకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అని జిల్లల నుంచి మున్నూరు కాపులు అందరూ కలిసి వచ్చి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డాక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మాజీ డైరెక్టర్, డాక్టర్ గడల శ్రీనివాస రావు, తీన్మార్ మల్లన్న, ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు కార్యవర్గ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** 124-డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని సీసీ రోడ్ల కొరకు గతంలో ముప్పై ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయిన ఆల్విన్ కాలనీ ఫేస్ 2 మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్మించిన నూతన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నేడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, అధ్యక్షులు అనిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, సమ్మద్, పోశెట్టిగౌడ్, ఇంతియాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ డైరెక్టర్ జనరల్ తెలంగాణ సివి ఆనంద్‌ను కలిసిన సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం




**వాస్తవ నేస్తం,నర్సాపూర్ (జి):** హైదరాబాద్ బంజారాహిల్స్ లో అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యాలయం లో ఏసీబీ జనరల్ డైరెక్టర్ ను కలిసి కరీంనగర్ రేంజ్ లోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ అధికారుల పూర్తిస్థాయి నియామకాలు చేపట్టాలని నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండలంలోని చాక్ పెల్లి గ్రామానికి చెందిన కలిసిన సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం విజ్ఞప్తి చేశారు. సిబ్బంది కొరతతో చాలా అవినీతి పరులు తప్పుకుంటున్నారని కరీంనగర్ రేంజ్ లోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అవినీతి అధికారులు గత ఆరు నెలలలో రెడ్ హ్యాండ్ గా పట్టుబడడంతో అవినీతి పరాకాష్టకు చేరిందని తెలియజేశారు.లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడంతోపాటు అవినీతి సొమ్ముతో కోట్లకు పడగలెత్తిన అధికారుల పైన దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సివి ఆనంద్ త్వరలోనే పరిశీలించి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అధికారులు లంచం అడిగితే ఎలాంటి భయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయాలని సామాజిక కార్యకర్త సయ్యద్ కలీం కోరారు.

# పోలీస్ కమిషనర్ వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన




**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు, వైఖరి నిరసిస్తూ సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సివై, పుల్లయ్య రౌడీషీటర్స్ అని ప్రకటిస్తూ అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజలే ప్రాణంగా తమ ఉన్నతమైన చదువులు వదులుకొని సమసమాజమే ధ్యేయంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ లో ఈ వ్యవస్థ మార్పు కోసం నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్నటువంటి ఆవుల అశోక్, బండి పుల్లయ్య మరి కొంతమంది నాయకులను కావాలని అక్రమ కేసులు బనాయించి పోలీస్ కమిషనర్ మాట్లాడటం చాలా దుర్మార్గం అయిందని దీన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యవర్గ సభ్యులు ఎలదండి బాబు, పాశం అప్పారావు, కుదురుపాక దర్గయ్య, బండారు భద్రయ్య, ఎస్.కే జానీ, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, పీఓడబ్ల్యు, వైరా డివిజన్ కార్యదర్శి నూనవత్ నీల, వైరా మండల కార్యవర్గ సభ్యులు, బర్ల ప్రతాప్ పాల్గొన్నారు.


# విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

**- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవికుమార్**



**వాస్తవ నేస్తం,వైరా:** నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి ఉపాధ్యాయ సంఘం నాయకులు పరిశీలించారు. చావా రవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారని అన్నారు. రాష్ట్రంలో విద్యా శాఖలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని దానిని వెంటనే సమస్య పరిష్కరించేందుకు మెగా డీఎస్సీ అని ప్రకటించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల డిఏను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి పాఠశాలల్లో మౌలిక వసతుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల సమస్య పరిష్కరించాలని, మధ్యాహ్న భోజనం కార్మికులకు బిల్లులు వెంటనే చెల్లించాలి వేతనాలను పెంచాలని కోరారు. విద్యార్థులకు ఇచ్చే పైకం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా నాయకులు, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్కిశెట్టి కృష్ణయ్య కి నివాళులర్పించిన భానోత్ మదన్‌లాల్




**వాస్తవ నేస్తం,వైరా:** మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ తండ్రి అక్కిశెట్టి కృష్ణయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇం చార్జ్, వైరా మాజీ శాసనసభ్యులు మదన్ లాల్ విప్పలమడక వెళ్ళి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయనతో పాటు వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతరాములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు, మాదినేని ప్రసాద్,పారుపల్లి నాగం, మేడా రాంబాబు,ముత్తమాల విజయరాజు,అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, అక్కిశెట్టి మురళి, అప్పం సురేష్, దేవరాజు,మేడ శ్రీను, వెంకటరత్నం,ఎడ్లపల్లి అర్జున్ రావు,ఇరిగినేని జగ్గయ్య, డబ్బురి నరసింహారావు,తాంద్ర రాము,ఇమ్మడి అర్జున్ రావు,అక్కిశెట్టి వెంకయ్య, అక్కిశెట్టి కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

# చిరు వ్యాపారులకు గొడుగులు అందజేత



**వాస్తవ నేస్తం,వైరా:** లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ నందు రోడ్డు పక్కన నాలుగు చక్రాలు బండిపై కొబ్బరికాయలు అమ్ముకుంటూ ఎండ నుండి కాపాడుకోవ డానికి సరైన సామాగ్రి, వసతి లేక ఇబ్బంది పడుతున్న వీధి వ్యాపారి సురభి మల్లేశ్వరరావు పరిస్థితి తెలుసుకొని వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధుసూదన్ రావు %శ్రీ%సహకారంతో ఎండ నుండి కాపాడుకునేందుకు వ్యాపారం కొనసాగించేందుకుగాను లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాయిపూడి వెంకటేష్ పెనుగొండ రిషి వర్ష, తదితరులు పాల్గొన్నారు.

## నోరు జారకు..!

నోరు జారితే...
నోట మాట జారితే...
మాట విలువ ఏమౌతుంది..?
మంట కలిసి పోతుంది...
...విలువలేని మాట
...విచారానికి బాట
రంకెలు వేసి
అది కష్టాలు రప్పిస్తుంది...
గుప్పెడు కన్నీళ్ళను
నీ గుండెలో గుప్పిస్తుంది...

నోరు జారితే...
నోట మాట జారితే...
మనిషి గౌరవం ఏమౌతుంది..?
మట్టి కరిచి పోతుంది.
...గౌరవం లేని బ్రతుకు
...గడ్డిపోచ కంటే అలుసు

ఆరని ఆవేదనకు
అది ఆర్డరు యిస్తుంది...
మారని నీ మంచితనాన్ని
మర్దరు చేస్తుంది...



పోలయ్య కవి
కూకట్లపల్లి
అత్తాపూర్
హైదరాబాద్...
9110784502

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో – వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## సంతాప సభలో పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** మాజీ మంత్రి నర్సారెడ్డి సంతాప సభ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మంగళవారం గాంధీ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంత్ రావు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కోదండ రెడ్డి, నిర్మల్ డీసీసీ అద్యక్షులు శ్రీహరి రావు, జడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నిర్మల్ జిల్లా సీనియర్ నాయకులు మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దశరథ రాజేశ్వర్, నర్సారెడ్డి రెడ్డి లతో కలిసి ఏఐసీసీ సభ్యులు, ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ నరేష్ జాదవ్ పాల్గొని నివాళులు అర్పించారు.

## నేడు నియోజకవర్గంలో మంత్రుల పర్యటన

**వాస్తవ నేస్తం,కోదాడ:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్, కోదాడ లలో నేడు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించనున్నారు. బుధవారం హెలికాప్టర్ ద్వారా హుజూర్ నగర్ చేరుకున్న అనంతరం హుజూర్ నగర్ ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి, సదుపాయాలను పరిశీలించనున్నారు. అనంతరం కోదాడ కు చేరుకొని కోదాడలో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాలకు శిలాఫలకం వేయనున్నారు.

## కేసీఆర్‌పై సీబీఐ




**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై ఎట్టకేలకు ప్రజాప్రయోజన వ్యాజ్యం హైకోర్టులో దాఖలైంది. మేడిగడ్డ కుంగుబాటుపై సీబీఐ విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకుడు నిరంజన్‌రెడ్డి పిల్ వేశారు. అయితే ఇప్పటికే వివరాలు సమర్పించాలని ప్రభుత్వం గత ప్రభుత్వాన్నే ఆదేశించింది. అయితే కొంత మసయం కావాలని అడ్వకేట్ జనరల్ కోరారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కొత్త కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తాజాగా మేడి గడ్డ కుంగుబాటుపై మరోమారు హైకోర్టు విచారణ జరిపింది. నివేదిక ఏమైందని ప్రభుత్వాన్ని అడిగింది. ఏం చేద్దామని ప్రశ్నించింది. మళ్లీ రెండు వారాల గడువు ఇచ్చింది. మరోవైపు విచారణకు తాము సిద్ధమని ఇప్పటికే సీబీఐ హైకోర్టుకు తెలిపింది.ఇప్పుడు అందరి దృష్టి కాంగ్రెస్ సర్కార్‌పై పడింది. ఇప్పటికే విజిలెన్స్ విచారణ చేపించిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రాథమిక నివేదిక ఇవ్వాలని కోరింది. ఈమేరకు విజిలెన్స్ నివేదిక సిద్ధం చేస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లోగా ఈ నివేదిక ప్రభుత్వానికి అందించే అవకాశం ఉంది. ఇందులో మేడిగడ్డలోనే రూ.3,200 కోట్ల అవినీతి జరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో కోర్టు నివేదిక కావాలని కోరడంతో ఇప్పుడ రాష్ట్ర ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందన్న ఆసక్తి నెలకొంది. సీబీఐ విచారణకు ఓకే చెబుతుందా.. లేక కేసీఆర్‌తో లాలూచీ పడి వెనుకడుగు వేస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం అంగీకరిస్తే సీబీఐ రంగంలోకి దిగుతుంది.

## పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు




**హైదరాబాద్ :** తెలంగాణలో ఓటర్లను ఆకట్టుకునేందుకు 3 ప్రధాన రాజకీయ పార్టీలు ఒక్కో వ్యూహం అనుసరిస్తున్నాయి. బీజేపీ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యమని చెబుతుంటే రాహుల్‌ను ప్రధానిని చేయాలని కాంగ్రెస్ పిలుపునిస్తోంది. తాముంటేనే తెలంగాణకు నిజమైన అస్తిత్వముంటుందని బీఆర్ఎస్ వాదిస్తోంది. లోక్‌సభ ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలోని పార్టీలు తమ ఎత్తుగడలతో ప్రత్యర్థి పార్టీలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విరుచుకుపడుతున్న టీబీజేపీ రానున్న ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు నెగ్గి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తామని చెబుతోంది. 2047 నాటికి దేశంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామంటోంది. మోదీ నాయకత్వంలో భారత్ విశ్వగురు అవతరించే తరుణమిదేనని కమలనాథులంటున్నారు.తెలంగాణలో ప్రజాపాలన వచ్చినట్లే కేంద్రంలో రాహుల్‌ను ప్రధానిగా దేశవ్యాప్తంగా ప్రజాప్రభుత్వం రావాలని తెలంగాణ కాంగ్రెస్ కోరుకుంటోంది. ఇండియా కూటమిని గెలిపించుకోవడమే లక్ష్యంగా దూసుకెళ్తోన్న రేవంత్ బీఆర్ఎస్–బీజేపీలను తూర్పారపడుతున్నారు.తెలంగాణ సమస్యలను తాము మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తగలమని బీఆర్ఎస్ అంటోంది. జాతీయ పార్టీలకు తెలంగాణ సమస్యలు పట్టవని గులాబీనేతలు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ గళం.. బలం తామేనంటూ గులాబీ పార్టీ రెడీ అవుతోంది. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తోంది.అయితే, మూడు ప్రధాన రాజకీయ పార్టీల్లో ఏ పార్టీ వాదానికి ప్రజలు మద్దతిస్తారో త్వరలోనే తేలనుంది.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## జిల్లా జర్నలిస్ట్ జేఏసీ బాధ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్




**వాస్తవ నేస్తం,ఆసిఫాబాద్:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా జర్నలిస్ట్ జేఏసీ బాధ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్ జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే కు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడేను జర్నలిస్టులతో కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇతర జిల్లాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చారని ఆసిఫాబాద్ జిల్లాలో కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను వారు విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో గతంలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కొరకు అన్ని సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పాటు చేసి జర్నలిస్టుల ఇండ్ల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని జిల్లాలోని ప్రజాప్రతినిధులు కూడా జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జేఏసీ నాయకులు ప్రకాష్ గౌడ్, వేణుగోపాల్, తుకారం, నరేందర్, సంతోష్, కృష్ణంరాజు, స్వామి, అన్నారావు, అబ్దుల్ హన్నాన్, అడప సతీష్, సోజర్, చందు, శ్రీధర్, రాజు, నితేష్ పాల్గొన్నారు.

# పోలీస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం




వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ క్యాలెండర్ ను స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో అధికారుల సమక్షంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం మంగళవారం విడుదల చేశారు. ప్రతి ఏటా జిల్లా పోలీసులకు క్యాలెండర్ అందించే సంప్రదాయం పోలీస్ శాఖలో కొనసాగుతుంది. ముందుగా పోలీస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అనంతరం పోలీసుల ఉద్దేశించి మాట్లాడుతూ.. నూతన ఉత్సాహంతో ప్రజలకు మరింత చేరువై విధులు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసు దర్యాప్తులో మరింత సాంకేతిక పరిజ్ఞానం జోడించి నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా అధికారుల పర్యవేక్షణలో కొనసాగాలని సూచించారు. ప్రజలకు నిస్వార్థమైన సేవలను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. శాంతి భద్రతలను పరిరక్షించే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే నేరాల సంఖ్య తక్కువగా నమోదు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి డిసిఆర్బి సిహెచ్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టీ మురళి, ఏవో భక్త ప్రహల్లాద, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచల వెంకటేశ్వర్లు, అసోసియేషన్ సభ్యులు గిన్నెల సత్యనారాయణ, చిందం దేవిదాస్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ధరణి, ఆసరా, రెండు పడక గదుల ఇండ్లు, తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారులకు వ్రాత పూర్వకంగా సమాచారం అందించాలాబీని సూచించారు. అనంతరం పరిశ్రమల శాఖ పై సమీక్షిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధికల్పన కొరకు సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పీఎం విశ్వ కర్మ యోజన పథకం పై విస్తృత అవగాహన కల్పించాలని, నిరుద్యోగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, మైనారిటీ సంక్షేమ అధికారి రాథోడ్ రమేష్, మున్సిపల్ కమీషనర్ శైలజ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రెండింటికి రేషన్ కార్డే...



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఒకటైన 200 ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధంచి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అధికారులు కూడా ఉచిత విద్యుత్ అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన బృందం శనివారం బెంగళూరు వెళ్లింది. బెంగళూరు విద్యుత్ సరఫరా కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించింది. గృహ జ్యోతి పథకం అమలును అర్థం చేసుకోవడానికి తెలంగాణ అధికారులు బెస్కామ్ కార్యాలయాన్ని సందర్శిం చారు.తెలంగాణకు చెందిన ఐఏఎస్ అధికారి ముషారఫ్ ఫరూఖీ నేతృత్వంలో బృందం కర్ణాటకకు వెళ్లింది. తెలంగాణ రాష్ట్రంలో ఇదే విధమైన ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడానికి గృహ జ్యోతి పథకం గురించి ఇన్‌పుట్‌లు తీసుకోవడానికి బెంగళూరు వెళ్లారు. వారు బెస్కామ్ ఎండి మహతేష్ బిలాగి, డైరెక్టర్ ఫైనాన్స్ ధర్షన్ జె, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రెవెన్యూ సెక్షన్ అధికారులతో చర్చలు జరిపారు.గృహ జ్యోతి పథకం కింద, కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నివాస గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది.2023 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఒకటి. ఈ పథకం ద్వారా ప్రభుత్వంపై ఏటా దాదాపు రూ.13,910 కోట్లు భారం పడే అవకాశం ఉంది. అయితే ఈ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందేందుకు ఎవరు అర్హులని సందేహాలు వస్తున్నాయి.రేషన్ కార్డు ఉన్నవారికే ఈ ఉచిత విద్యుత్ పథకానికి అర్హులుగా ప్రకటించారు. అయితే కిరాయి ఉండేవారికి ఎలా ఉచిత విద్యుత్ అందిస్తారానేది ప్రశ్నగా మారింది. ఈ ఉచిత విద్యుత్ పాటు త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ ఇచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం పథకాన్ని కూడా ప్రారంభించే అవకాశం ఉంది. దీంతో పాటు కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

# హీరోగా రీఎంట్రీ ఇస్తున్న 'కిక్' సినిమా విలన్



పముఖ నటుడు శామ్.. చిన్న గ్యాప్ తర్వాత హీరోగా మళ్లీ సినిమా చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు 'అస్త్రం' అనే టైటిల్ నిర్ణయించారు. బెస్ట్ మూవీస్ పతాకంపై ధన షణ్ముగ మణి నిర్మిస్తుండగా.. నటుడు అరవింద్ రాజగోపాల్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రముఖ మోడల్ నిరంజని ఈ చిత్రంతోనే హీరోయిన్‌గా పరిచయమవుతోంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సుందర మూర్తి సంగీతమందిస్తున్నారు. ఇది క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ స్టోరీతో ఉంటుందని దర్శకుడు చెప్పుకొచ్చాడు. కరోనా కాలంలో 30 నిమిషాల నిడివితో కథ అనుకున్నాను కానీ తర్వాత అది సినిమా స్టోరీగా మార్చినట్లు తెలిపాడు. సోషల్ మీడియా ద్వారా శామ్‌కు కథ చెప్పగా, ఆఫీస్‌కి పిలిపించుకుని ఓకే చెప్పి సినిమా చేయడానికి రెడీ అయినట్లు చెప్పాడు. ఇందులో శామ్ పోలీసు అధికారిగా నటిస్తున్నారు. కాగా చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని 40 మంది సినీ ప్రముఖులు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయడం విశేషం.





## ఏపీ రాజకీయాలపై మరో సినిమా..

# ఆకట్టుకుంటున్న 'రాజధాని ఫైల్స్' ట్రైలర్..

టాలీవుడ్‌లో ఈ మధ్య ఏపీ రాజకీయాలకు సంబంధించి సినిమాలు రావడం కామన్ అయిపోయింది. ఇప్పటికే సంచలన దర్శకుడు ఆర్జీవీ వ్యూహం అంటూ రానుండగా.. మరోవైపు ఏపీ సీఎం జగన్ జీవితం ఆధారంగా యాత్ర-2 రాబోతుంది. అయితే ఇవి సరిపోవు అన్నట్టు తాజాగా అమరావతి రైతుల ఉద్యమం నేపథ్యంలో 'రాజధాని ఫైల్స్' అనే చిత్రం రాబోతుంది. అఖిలన్, వీణ ప్రధాన పాత్రధారులుగా వస్తున్న ఈ సినిమాను భాను దర్శకత్వం వహిస్తుండగా.. కంఠంనేని రవిశంకర్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. అరుణప్రదేశ్ రాష్ట్ర రాజధాని కోసం తమ భూముల్ని త్యాగం చేసిన వేలాది రైతుల ఆవేదన నేపథ్యంలో 'రాజధాని ఫైల్స్' తెరకెక్కుతుంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ ఆకట్టుకుంటుంది. శ్రీమతి బిందు సమర్పణలో వస్తున్న ఈ సినిమాలో వినోద్‌కుమార్, వాణీ విశ్వనాథ్, పవన్, మధు, అజయ్‌రత్నం, అంకిత ఠాకూర్, అమృత చౌదరి తదితరులు నటిస్తుండగా.. మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.




# 18 ఏండ్ల తర్వాత చిరుతో జోడి కడుతున్న త్రిష



పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌లో చిరంజీవి కూడా జాయిన్ అయ్యాడు. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. దీనికి సంబంధించి ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపారు. ఇక 'విశ్వంభర' షూటింగ్‌లో చిరంజీవితో పాటు త్రిష కూడా జాయిన్ అయినట్లు వెల్లడించారు. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

# ఆరేళ్ల కష్టం.. బేబీలో ప్రతి సీన్ అలానే రాశారు

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి కీలక పాత్రల్లో నటిస్తున్న కోలీవుడ్ చిత్రం 'ట్రూ లవర్'. ఈ చిత్రానికి ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 10న తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుత రోజుల్లో ప్రేమికుల మధ్య మోడరన్ డే రిలేషన్స్ నేపథ్యంలో ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే ఈ మూవీ టాలీవుడ్ హక్కులను బేబీ నిర్మాత ఎస్‌కేఎన్, డైరెక్టర్ మారుతి దక్కించుకున్నారు. వీరిద్దరు సంయుక్తంగా ట్రూ లవర్‌ను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న డైరెక్టర్ మారుతి ఆసక్తికర కామెంట్స్ చేశారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. 'ఈ సినిమాకు ఎందుకు చూడమని చెబుతానంటే. ఒక మగాడి బాధ ఎలా ఉంటుందో చూపించాడు. అమ్మాయి చాలా ఈజీగా తీసుకుంటారు. ఇక్కడ అమ్మాయిల తప్పుకాదు. తన ప్రియురాలిని ఎవరైనా ట్రాప్ చేస్తాడేమో అని ఆమె లవర్ భయపడుతూ ఉంటాడు. అతని బాధను తెరపై చూపించే ప్రయత్నమే ఈ సినిమా. సిన్సియర్‌గా లవ్ చేసే వారి బాధ వర్ణనాతీతం. అలాంటి వ్యక్తి తన ప్రేమ కోసం ఏం చేస్తాడనేదే కథ. ఈ కథను డైరెక్టర్ దాదాపు ఆరేళ్లు కష్టపడి రాశాడు. బేబీ సినిమా చూసేటప్పుడు ప్రతి సీన్ అలానే రాసుకున్నారు. ఇలాంటి కంటెంట్ ఉన్న ఈ సినిమాను ఎవరు మిస్సవరనేది నా నమ్మకం.' అని అన్నారు. కాగా.. మారుతి ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్‌తో రాజాసాబ్ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL 00067, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com